W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
25-7-2025
భద్రాద్రి కొత్తగూడెం





## మున్నేరు ఉధృతి పరిశీలనలో
# మంత్రి తుమ్మల



ఖమ్మం నగరాన్ని మున్నేరు వర్ష ప్రవాహం మళ్లీ భయపెట్టే స్థాయిలో ముంచుకొస్తుండటంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రంగంలోకి దిగారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో మున్నేరు నది ఉధృతంగా ప్రవహిస్తున్న వేళ, మంత్రి మున్నేటి వరద పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.

09

# పొలిటికల్ వార్

## వీరయ్య - వెంకట్రావు మధ్య ముదిరిన వర్గ పోరు

- ఎమ్మెల్యే శిబిరం నుండి పోలీసులకు ఫిర్యాదు
- మాజీ ఎమ్మెల్యేపై ప్రాణహాని ఆరోపణలు
- రచ్చకెక్కిన కాంగ్రెస్ విభేదాలు
- వర్గ విభేదాలతో అయోమయంలో కార్యకర్తలు



10

భద్రాచలంలో రాజకీయ వేడి మరోసారి పెరిగింది. నియోజకవర్గ రాజకీయాల్లో ప్రధాన శక్తులుగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వర్గం మరియు మాజీ ఎమ్మెల్యే పొదేం వీరయ్య వర్గ విభేదాలు మరోసారి భగ్గుమ న్నాయి. సామాజిక మాధ్యమాల్లో తలెత్తిన మాటల యుద్ధం నేరుగా భౌతిక దాడులకు దారి తీసింది. గతంలో నియోజకవర్గానికి ప్రతినిది . గా ఉన్న మాజీ ఎమ్మెల్యే పొదేం వీరయ్య, ప్రస్తుతం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వర్గాల మధ్య వర్గపోరు తీవ్ర రూపం దాల్చింది. తాజాగా ఈ వివాదం పోలీస్ స్టేషన్లకు చేరుకుంది.

భద్రాచలం,మహా





గతవారం రోజులుగా సోషల్ మీడియాలో ఇరు వర్గాలూ ఒకరిపై ఒకరు తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, వివాదాస్పద పోస్టులు షేర్ చేయడం ప్రధాన కారణమని స్థానికంగా చర్చించుకుంటున్నారు. "పదవులు కోల్పోయిన తర్వాత కూడా శాంతంగా ఉండలేక, మాజీ నేతల దుర్వ్యవహారాలు ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నాయి" అని పలువురు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



09

## లంకలో చిక్కిన.. ఐదుగురు సేఫ్

### కలెక్టర్ ఆదేశాలతో రక్షించిన రెస్క్యూ టీమ్

తీవ్ర వర్షాలు, వరద ప్రవాహాలతో ఖమ్మం జిల్లా పలు ప్రాంతాల్లో ప్రజల జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న వేళ... చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో ఐదుగురు గ్రామస్థులు గేదెలు మేపేందుకు వెళ్లి మున్నేరు నది ఉధృతికి లంకలో చిక్కుకుపోయారు.

## దేశ ప్రజల మనుగడకు కమ్యూనిస్టులే దిక్సూచి

దేశప్రజల మనుగడుకు కమ్యూనిస్టులే దిక్సూచి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక పద్మశాలి భవన్లో కొత్తగూడెం పట్టణ 27 మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ సెంటర్ నుండి భజనమందిర్ వరకు ఐదువేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలు నృత్యాలతో అలరించారు.



## జర్నలిస్టులకు అండగా ఉంటా

### వచ్చే వారం నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై చర్చ

- ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ కోర్టు పరిధిలోని అంశం
- ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో సలహా తీసుకుంటున్నాం
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి



04

## ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని

సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం చేస్తున్న యువతి హఠాన్మరణం చెందడం కుటుంబాన్ని, స్నేహితులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.



08

మహా పత్రిక
ANN తెలుగు

# కృత్రిమ మేధస్సు ద్వారా విద్యా ప్రమాణాలు పెంపు

## విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా



**ఖమ్మం, మహా:** కృత్రిమ మేధస్సు ద్వారా ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అన్నారు. విద్యా శాఖ కార్యదర్శి, విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి గురువారం ఖమ్మం ఎన్.ఎస్.పి. కాలనీ లోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలోని కృత్రిమ మేధస్సు (ఏఐ) పై ఏర్పాటు చేసిన ఏఐఏఎక్స్ఎల్ ల్యాబ్ ను, 4వ తరగతిలో విద్యా బోధనను విద్యాశాఖ కార్యాదర్శి పరిశీలించి అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు. ఏఐ కంప్యూటర్ ల్యాబ్ లో పిల్లలకు ఏం నచ్చింది, కంప్యూటర్ పాఠం అనుభవం ఎలా ఉంది, చదవడం సులభంగా వస్తుందా, అర్థం అవుతుందా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 4వ తరగతిలో బోధన తీరును పరిశీలించిన విద్యా కార్యాదర్శి మంచి బోధనా పద్ధతులను అనుసరిస్తున్న ఉపాధ్యాయురాలు వలసాల ఉమను అభినందించారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఏఐ ల్యాబ్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రస్తుతం ఉన్న స్థితిగతుల ఆధారంగా కంప్యూటర్ లో బోధన జరుగుతుందని, పిల్లలకు చదవడం, చదివింది అర్థం చేసుకోవడం ఏఐ బోధనతో మరింత సులభతరం అవుతుందని అన్నారు. తెలుగు, ఆంగ్లం, బేసిక్ మ్యాథ్స్ ను ఏఐ ద్వారా విద్యార్థులు క్రమ పద్ధతిలో నేర్చుకునేందుకు అవకాశం లభించిందని అన్నారు. పాఠశాలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల చదువుతున్నారని తెలుసుకున్న విద్యా శాఖ కార్యదర్శి పాఠశాల సిబ్బందిని అభినందించారు. మన పాఠశాలకు వచ్చిన పిల్లలు వేరే పాఠశాలకు వెళ్లకుండా చూసుకోవాలని, 5వ తరగతి తర్వాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలల వైపు వెళ్లేలా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ద్వారా విద్యా బోధన ప్రారంభించామని 1 నుంచి 5వ తరగతి వరకు ఎఐ బోధించే పాఠాలను ఒక యాప్ కు అనుసంధానించి ప్రతి విద్యార్థి పురోగతి ఏ విధంగా ఉంటుందో అధ్యయనం చేస్తున్నామని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో 30 కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజూ విద్యార్థులకు ఏఐ ల్యాబ్ తరగతి ఉండేలా షెడ్యూల్ రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి నెలా పిల్లల పురోగతిపై సమీక్షలు పెట్టుకోవాలని, ఖమ్మం నగరాన్ని ప్రాథమిక విద్యలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్. హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి, సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి – జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, హెడ్ మాస్టర్ బుర్రి వెంకన్న, సీఎంఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణపై విసిపిసి సమావేశం



**బోనకల్,మహా:** తూటికుంట్ల గ్రామాన్ని బాలల స్నేహ పూర్వకంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ (విసిపిసి) ఆధ్వర్యంలో గురువారం గ్రామ సమావేశం జరిగింది. అంగన్వాడీ టీచర్ రాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సమాజ సేవకులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొని బాలల హక్కులు, సంక్షేమ కార్యక్రమాలపై విశ్లేషణ జరిపారు. పల్లెల్లో పిల్లల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వ పథకాలు ఎలా చేరవేయాలన్నదానిపై సమావేశం ప్రధానంగా దృష్టి సారించింది. పంచాయతీ కార్యదర్శి బి. సురేష్ మాట్లాడుతూ, గ్రామంలో పేదరికంలో నివసిస్తున్న కుటుంబాల్లోని పిల్లలకు ప్రభుత్వ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. “బాలల హక్కులకు భంగం కలగకుండా, తూటికుంట్లను బాలస్నేహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సహకారంతో పనిచేస్తాం” అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లు రమణ, రేణుక, హెల్త్ సూపర్వైజర్ ఎం. దానయ్య, ఏఎన్ఎం కె. మేరీ, ఆశా కార్యకర్తలు మమత, కృష్ణవేణి, తిరుపతమ్మలతోపాటు గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోనకల్ మెయిన్ రోడ్డు నీటిమయం



**బోనకల్,మహా:** లిబోనకల్ మెయిన్ సెంటర్...ఇది బోనకల్ మండల ప్రజల హృదయం. నిత్యం వాణిజ్య కార్యకలాపాలు, బ్యాంకింగ్ సేవలు, ప్రజా రవాణా అన్నీ ఈ రహదారిపైనే నడుస్తుంటాయి. కానీ గత కొంత కాలంగా ఈ రహదారి నిరంతరంగా నీటితో నిండిపోయి ప్రమాదకరంగా మారింది. ఎప్పటికప్పుడు వర్షాలు కురిసే వేళల్లో ఇది పూర్తిగా మునిగిపోతూ, ప్రజల దైనందిన జీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. ఎమ్మార్వో, ఎంపిడిఓ కార్యాలయాలకు అతి సమీపంలో ఉన్నప్పటికీ, అధికారుల నుంచి స్పందన లేకపోవడం వింతగా మారింది. వందలాది ప్రజలు, వాహనదారులు, పాదచారులు ఈ పొడవైన నీటి ప్రవాహాన్ని తాటి మీద నడకగా భరిస్తున్నారు. రోడ్డుపై నిత్యం వాహనాలు స్కిడ్ కావడం, బురద మోపు ప్రజలపై పడటం, వాణిజ్య కార్యకలాపాల్ని తీవ్రంగా ప్రభావితం చేయడం ఇవన్నీ స్థానిక అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. బోనకల్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి..అంటే మెయిన్ సెంటర్ రోడ్డు..ప్రస్తుతం నిర్విరామంగా నీటిలో మునిగిపోయి జనజీవనాన్ని పాడు చేస్తోంది. ఎమ్మార్వో, ఎంపిడిఓ కార్యాలయాల కేవలం కూతవేటు దూరంలో ఉన్న ఈ రహదారిపై నిరంతరం నీరు ప్రవహిస్తున్నా, సంబంధిత శాఖల అధికారులు కనీస స్పందన కూడా చూపించడం లేదు.

## పిల్లల సమగ్ర అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు



**సింగరేణి, మహా:** మోడల్ స్కూల్స్ లో చదివే పిల్లల సమగ్ర అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అన్నారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి గురువారం సింగరేణి మండలం, కారేపల్లి మోడల్ స్కూల్, హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ నిర్వహణలో పూర్తి పారదర్శకత ఉండాలని అన్నారు. పిల్లలను ఇంటారాక్ట్ చేస్తూ వారి సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు చేతులు కడగటం వంటి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. మోడల్ స్కూల్ పరిసరాల్లో పిచ్చి మొక్కల తొలగింపు రెగ్యులర్ గా జరగాలని అన్నారు. పీఎం శ్రీ మోడల్ స్కూల్స్ క్రింద రాష్ట్రంలో 116 పాఠశాలలు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పథకం క్రింద లైబ్రరీ గ్రాంట్స్ తో ప్రతి పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటు, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, పాఠ్యాంశాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు చిన్న పిల్లల నీతి కథల పుస్తకాలు, చందమామ, బాల మిత్ర వంటి మ్యాగజైన్ లు అందుబాటులో పెట్టాలని, పిల్లలకు రీడింగ్ హ్యాబిట్ పెంచాలని అన్నారు.

## ఆన్లైన్ తరగతులు ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలి



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24 (మహా):** రాష్ట్ర ప్రభుత్వం, “ఖాన్ అకాడమీ’ సంయుక్త నిర్వహణలో కేజీబీవీ విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు భౌతిక రసాయన శాస్త్రాలు మరియు గణితం పై ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నదని, దీనిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకొని మంచి విద్యాసామర్థ్యాలు సాధించడంతోపాటు పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థినులకు సూచించారు. పాల్వంచలోని కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన అక్కడ పిల్లలు ఖాన్ అకాడమీ ద్వారా ఏర్పాటైన ఆన్లైన్ తరగతులను, వాటిని పిల్లలు వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని గ్రంథాలయాన్ని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి పిల్లలకు అవసరమైన పుస్తకాలను ఎక్కువగా తప్పించుకోవాలని ఏమేమి పుస్తకాల అవసరం పిల్లలకు ఉండదు ఆ పుస్తకాల జాబితాను తనకు అందజేయాలని, అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఏడు కంప్యూటర్లకు తోడు ఇంకా ఎన్ని కంప్యూటర్లు అవసరము తెలియజేస్తే వీటన్నింటినీ అందజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల విషయంలో ఎటువంటి రాజీ పడకుండా అవసరమైన అన్ని వస్తువులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలకు కావలసిన ఇంటర్నెట్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాల్వంచ కేజీబీవీని ఒక మోడల్ కేజీబీవీ గా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్ కే సైదులు, బాలిక విద్య కోఆర్డినేటర్ జె. అన్నామని, విద్యాసాక్ ఇంజనీరింగ్ అధికారులు, పాల్వంచ తాసిల్దార్ పాల్గొన్నారు.

# లాక్కున్న భూములను రికవరీ చేయాలి



**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట మండలంలో స్వాతంత్ర సమరయోధులకు ప్రభుత్వం కేటాయించిన భూములు కొందరు బడాబాబుల చేతిలోకి వెళ్లాయని, వాటిని రికవరీ చేసి అర్హులైన వారికి అప్పగించాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి కంటే కేశవ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన అశ్వారావుపేట తహశీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమ పద్ధతిలో ప్రజల భూములను తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, కొందరు స్వాతంత్ర సమరయోధుల భూముల్ని దొంగచాటుగా సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ అంశాన్ని గతంలోనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, అయినప్పటికీ ఇప్పటివరకు చర్యలు కనిపించడం లేదని మండిపడ్డారు. వెంటనే భూములపై సర్వే జరిపి నిజమైన హక్కుదారులకు అప్పగించాలని, లేనిపక్షంలో ఆధార్ పార్టీ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ యూత్





**అశ్వారావుపేట, జూలై 24, మహా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా అశ్వారావుపేట మండలం గుర్రాలచెరువులో బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ కలపాల దుర్గయ్య, బీఆర్ఎస్ యువజన నాయకులు కలపాల సురేష్, రాజు నేతృత్వంలో నిర్వహించారు. గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కలపాల దుర్గయ్య మాట్లాడుతూ, కేటీఆర్ విజన్‌తో రాష్ట్రానికి అభివృద్ధి పునాది పడింది. పల్లెల్లోనూ పట్టణాల్లోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన పథకాల ఫలితం ప్రజల జీవితాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రభుత్వం బీఆర్ఎస్‌దే అనే విశ్వాసం ప్రజల్లో నాటుకు పోయింది అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు మోహన్ రెడ్డి, గోడవర్తి వెంకటేశ్వరరావు, గుర్రాలచెరువు యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పాలు, పండ్లు పంపిణీ



**దమ్మపేట ,జూలై 24 మహా :** బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల బిఆర్ ఎస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరైనారు.నాయకులందరితో కలిసి ఆయన కేక్ కట్ చేశారు అనంతరం ఇటీవలే ప్రమాదవశాత్తు మొద్దులగూడెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త తంగెళ్లముడి పోలయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బిఆర్ ఎస్ ఎన్ ఆర్ఐ సెల్ విభాగానికి చెందిన తన్నీరు మహేష్ ,దేవులపల్లి ప్రవీణ్ ,వెన్నెపల్లె రఘురాం(అశ్వారావుపేట బాబు గారి మనవడు) పంపిన లక్ష రూపాయల చెక్కును అందజేశారు .అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్,మాజీ వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు,దారా యుగంధర్,మాజీ సర్పంచ్ నరసింహా రావు,అంకత ఉమా మహేశ్వరరావు,రావుల శ్రీను,జలగం వాసు,తుమ్మల లక్ష్మణ్ రావు,ఉపాధ్యక్షుడు గాజుబోయిన ఏసు,కాశీని శ్రీను, బుడే,అబ్దుల్ జిన్నా తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## సమాచార పౌరసంబంధాల శాఖా పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం రూరల్, మహా:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 వ డివిజన్ రామన్నపేటలో రూ. 96 లక్షలతో, 59వ డివిజన్ దానవాయిగూడెం లో రూ. 100 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రెయిన్ ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి, కార్తికేయ ఫంక్షన్ లో 1, 59, 60 డివిజన్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఒక్కటిన్నర సంవత్సరాలు అయిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరంట్, 500 రూపాయలకే గ్యాస్ సిలండర్, క్రొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హాస్టల్ పిల్లలకు 40 శాతం మెస్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీల పెంపు, ఉగాది నుండి పెద్దోళ్ళు తినే సన్న బియ్యం రేషన్ కార్డు పేదలందరికి ఇవ్వడం, రేషన్ కార్డుల్లో కొత్త పేర్లు చేర్చడం, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు వంటివి అనేకం ఉన్నాయన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఈ మూడు డివిజన్లలో అత్యధికంగా నిరుపేదలు ఉన్నారన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి నిస్వార్థంగా, కమీషన్ ఒక్క రూపాయి లేకుండా పథకాలు అందజేస్తున్నామన్నారు. మూడు డివిజన్లలో ఇప్పటివరకు 19 కోట్ల తో రోడ్లు నిర్మాణం చేసుకున్నట్లు, ప్రస్తుతం మరో 2 కోట్లతో పనులు చేపట్టినట్లు, మరో 3 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నట్లు, మొత్తంగా 3 డివిజన్లలో 24 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో వంద శాతం రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. పేద ప్రజల చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని, త్వరలో రెండో విడత మంజూరు ఉంటుందని తెలిపారు. 1, 59, 60 డివిజన్ల పరిధిలో 150 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందిస్తున్నట్లు, ఇండ్లు ఈ విడతలో రాని వారు నిరుత్సాహ పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని అన్నారు. ఇండ్ల మంజూరు అయిన వారు, వెంటనే నిర్మాణం చేపట్టాలని, పునాది పూర్తి చేస్తే ఒక లక్ష, స్లాబ్ వరకు ఒక లక్ష, స్లాబ్ వేస్తే 2 లక్షలు, గృహ ప్రవేశంవరకు ఒక లక్ష వెంట వెంటనే అందజేస్తామన్నారు. పావలా కూడా ఎవరికీ ఇవ్వకుండానే రాబోయే మూడు విడతల్లో మిగిలిన వారందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి అన్నారు.

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు







**కూసుమంచి, జులై 24, మహా:** పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కూసుమంచి బస్టాండ్ సెంటర్లో బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి భారీ ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసీఫ్ పాషా, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా మర్చిపోను... విస్మరించను

## వచ్చే వారం నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై చర్చ

- ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ కోర్టు పరిధిలోని అంశం
- ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి

**వైరా, మహా:** ఏ నిమిషం కూడా తాను జర్నలిస్టులను మర్చిపోను... విస్మరించనని... ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పడ్డంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని.... గత 18నెలలుగా ప్రజాపాలన సజావుగా సాగడంలో వారి సహకారం ఉందని వారి న్యాయపరమైన కోరికలు తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని శబరి గార్డెన్ లో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... రంగ రంగ వైభవంగా వైరా పట్టణంలో ఏర్పాటు చేసుకున్న ఐజేయూ మహాసభకు నేను రావడం ఆనందంగా ఉంది. పదేండ్ల పాటు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వంలో నేనూ కొంతకాలం ఉన్నప్పటికీ మీకోసం ఏమి చేయలేని



నిస్సహాయక స్థితిలో కొనసాగాను. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, నిజాన్ని వెలికితీయడంలో మీరు పడ్డ బాధలు నాకు తెలుసు. ఈ జిల్లాలోనే కాదు... రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఇబ్బందులు పడ్డ జర్నలిస్టులు ఉన్నారు. మీరు కోరుకున్న మూడు కోరికల్లో ఒకటి ఇండ్ల స్థలాల కేటాయింపు సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో.... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం. నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై సోమ లేదా మంగళవారాల్లో చర్చించి ఎలా చేస్తే బాగుంటుందో ఓ నిర్ణయం తీసుకుందాం. దీనిపై ఓ స్పష్టత వస్తే హెల్త్ కార్డులు ఇవ్వడమనేది పెద్ద ఇబ్బంది కాదు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చేదాంట్లో జర్నలిస్టులు కూడా ప్రధాన పాత్ర పోషించారు. ఎట్టి పరిస్థితుల్లో నేను కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ మీ న్యాయమైన కోరికలను నెరవేర్చే దాంట్లో పాజిటివ్ దృక్పథంతో ముందుంటామని మరోమారు స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఏదైనా ఓ నిర్ణయం తీసుకుంటే అది కాంప్లికేటెడ్ కావొద్దని... ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపొద్దని ఉద్దేశ్యంతో మీడియా మిత్రుల కోరికల అమలుకు కాస్తా జాప్యం జరుగుతుంది. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఈ ప్రభుత్వం ఇవ్వదని పేర్కొంటూ ఈ సభకు ఆహ్వానించిన సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

## ఉపాధ్యాయ విద్యారంగ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**టేకులపల్లి - మహా:** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి(యూఎస్పిసి)మూడు దశల పోరాట కార్యక్రమాల్లో భాగంగా మొదటి దశ కార్యక్రమంలో యూఎస్పిసి టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన



తెలిపి, ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూఎస్పిసి జిల్లా నాయకులు గుగులోత్ హరిలాల్ నాయక్,వి.వరలక్ష్మి,బి.కిషోర్ సింగ్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, పిఆర్సి నివేదికను వెలువరించి వెంటనే జూలై 2023 నుండి పిఆర్సి ప్రకటించాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి,5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించాలి,గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో పండిట్ పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.రామరాజు,పి.సమ్మయ్య, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.మాన్సింగ్,డి.హరి కుమార్, టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ ఏ.రామ్మూర్తి, టిపిటిఎఫ్, టీఎస్ యుటిఎఫ్ కార్యకర్తలు బి.వెంకటేశ్వర్లు,కె.సుందర్,బి. రామచందర్ పాల్గొన్నారు.

## దుకాణాల ముందు స్టాక్ బోర్డులు లేకుంటే చర్యలు

**నేలకొండపల్లి, జూలై 24 మహా:** ఎరువుల దుకాణాల వద్ద స్టాక్ వివరాలు, ధరల బోర్డులను ఏర్పాటు చేయకుంటే చర్యలు తీసుకుంటామని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ హెచ్చరించారు. మండలం లోని వివిధ ఫెర్టిలైజర్స్ దుకాణాలను గురువారం తనీఖీ



చేశారు. పలు రికార్డులను, దుకాణం ముందు స్టాక్ బోర్డు లను పరిశీలించారు. డీలర్ల కు పలు సూచనలు చేశారు. అనంతరం చెన్నారం గ్రామంలో ప్రకృతిఎ వ్యవసాయం లో వెదజల్లే పద్ధతి లో వేసిన రైతుల పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు అరవింద్, దుర్గాభవాని, డీలర్లు గెల్లా వెంకటేశ్వరరావు, కిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24 (మహా):** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని, అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకి వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని స్పష్టం చేశారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు

**టేకులపల్లి - మహా :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బొమ్మనపల్లిలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ శ్రేణులు ఈ యొక్క కార్యక్రమంలో



టేకులపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్ గౌడ్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి బుర్రి వెంకటేష్ జగదీష్ వాసు పృథ్వి వంశీ సాంబయ్య చెల్లా బాయ్ ఎల్. మోహన్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

## కూసుమంచి మండలం, ధర్మతండా వాసికి శిక్ష

**కూసుమంచి, జులై 24, మహా:** ఇంటి బయట ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలికను మాయమాటలతో ఇంటికి తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందుతుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు



రెండు లక్షల రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ కె. ఉమాదేవి గారు గురువారం తీర్పు వెల్లడించారని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**నేలకొండపల్లి, జూలై 24 మహా:** ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి కమిటి ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్ల తో



కూడిన వినతి పత్రం ను స్థానిక తహశీల్దార్ కు అందించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు మాట్లాడారు...విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. నలభై మంది దాటితో ఒక ఉపాధ్యాయుడు ను నియమించాలని, బదిలీలు, పదోన్నతులు వెంటనే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పద్మ, వివిధ సంఘాల ప్రతినిధులు తొర్తి గురవయ్య, జ్యోతి, రామారావు, తేజావత్ గోవిందరావు, కరుణశ్రీ, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, నాగుల్మేరా, రామ్నరేష్, గోపాలరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన బత్తుల సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేసిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ



కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోశాలు, మధురెడ్డి, లక్కినేని శ్యామ్, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రెటరి



**కారేపల్లి, మహా :** కారేపల్లి మోడల్ స్కూల్ ను రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాన సందర్శించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యాలయంలో తరగతి గదులు, ల్యాబ్‌లు, గ్రంధాలయం, వంటగదులను ఆమె తనిఖీ చేశారు. మోడల్ స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ తరగతి గదులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యార్ధులతో మాట్లాడారు. కంప్యూటర్ నాలెడ్జిని పరీక్షించారు. ల్యాబ్ నిర్వాహణతీరు పట్ల ప్రసంశలు కురిపించారు. ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ ను అభినందలతో ముంచెత్తారు. మోడల్ స్కూల్‌లో అవసరాలను గుర్తించి వెంటనే వాటిని సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. సైన్స్ ల్యాబ్, గ్రంధాలయను పరిశీలించి వాటి స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట పాఠశాల విద్యాడ్కెరక్టర్ నవీన్‌నికోలస్, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, శిక్షణా కలెక్టర్ స్వరూప్‌శర్మ, అడిషనల్ డ్కెరక్టర్ రాజీవ్, సమగ్రశిక్షా జాయింట్ డ్కెరక్టర్లు మదన్‌మోహన్, వెంకటనర్సమ్మ, వరంగల్ ఆర్జేడీ సత్యనారయణరెడ్డి పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలి



**కారేపల్లి, మహా :** ఎడతెరిపిలేని వర్షాలతో కారేపల్లి మండలంలో వాగులు, చెరువులు, కుంటలు పొంగుతున్నాయి. వాగులు పొంగి రహదారులపై ప్రవహించే మార్గాలను నిరంతరం పర్యవేక్షించాలని ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ అన్నారు. గురువారం పేరుపల్లి నాగరాజుకట్టు, బుగ్గవాగు లను ఎంపీడీవో పరిశీలించారు. బుగ్గవాగు పక్కనే ఉన్న పేరుపల్లి డబల్ ఇండ్లకాలనీ వాసులతో ఆయన మాట్లాడారు. ఎలాంటి భయాందోళనకు గురికావద్దనే బుగ్గవాగు ఉదృతంగా ప్రవహిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. వర్షాల ప్రభావాన్ని బట్టి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందనితెలిపారు. తొడితలగూడెం పెద్దచెరువు అలుగు పొంగి ప్రవహిస్తుండటంతో దానిపై నుండి రాక పోకలకు అధికారులు అంక్షలు పెట్టారు.

## విధులు బహిష్కరించిన జీపీ కంప్యూటర్ ఆపరేటర్లు



**కారేపల్లి, మహా :** గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల కు వేతనతగ్గింపును నిరసిస్తూ, పెండిరగ్ వేతనాలు ఇవ్వాలని, హెచ్‌ఆర్ పాలసీని వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ 24,25 తేదిలలో రెండు రోజుల విధుల బహిష్కరణకు పిలుపునిచ్చారు. దానిలో భాగం గురువారం కంప్యూటర్ ఆపరేటర్లు విధులను బహిష్కరించారు. ఈసందర్భంగా ఎంపీడీవోకు కంప్యూటర్ ఆపరేటర్లు వినతిపత్రం అందజేశారు. 10ఏండ్లుగా పని చేస్తున్న ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, వేతనాలు జనవరి%–%2025 నుండి రూ. 22750 ఇస్తుండగా దానిని రూ. 19500కు తగ్గించి వేతనాలను బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నారని వినతిలో ఆవేదనవ్యక్తం చేశారు. ఏప్రిల్ మాసం నుండి వేతనాలు ఇవ్వటం లేదని దీంతో తమ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లుకు హెచ్‌ఆర్ పాలసీ వర్తింపచేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిలో కోరారు. 25వ తేది కూడా విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీహెచ్.ప్రశాంత్, జీ.సురేందర్, కృష్ణ, అనూష తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించడంలో విఫలం

**చింతకాని, మహా:** రైతులకు అత్యవసరమైన యూరియాను సరఫరా చేయడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ చింతకాని మండల అధ్యక్షుడు కొండా గోపి మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తగినన్ని యూరియా బస్తాలను రాష్ట్రానికి పంపిణీ చేస్తుండగా, వాటిని రైతుల వరకు సమర్థంగా చేరవేయడంలో రాష్ట్ర వ్యవసాయ పరిపాలన విఫలమవుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు తార్కికమైన ఉదాహరణగా ఆయన తెలిపారు – రైతులు నేరుగా లైన్లో నిలబడలేక తమ చెప్పులను లైన్‌లో పెట్టి, వర్షం వచ్చేస్తుందేమో అన్న భయంతో వ్యధపడుతున్నారని అన్నారు. ఇది రైతులను అవమానపరిచే పరిస్థితి అని, వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల వైఖరికి ఇది నిదర్శనమన్నారు.

# సామాజిక బంధాలు పెంపొందించే విదంగా క్రీడలు ఉండాలి

## క్రికెట్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి తుమ్మల



**దమ్మపేట,జూలై 24 మహా :** గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడలు సామాజిక బాద్యతలను పెంపొందించే విదంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని గండుగులపల్లి లో ఆయన స్వగృహంలో ఫోటో ,వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆద్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ ను గురువారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం ,భద్రాద్రి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం చాలా శుభ పరిణామం అన్నారు. క్రీడల వలన ప్రాంతాల మద్యన సత్సంబంధాలు ఏర్పడి ,సామాజిక బాద్యతలను పెంపొందిస్తాయన్నారు. అనంతరం యూనియన్ అద్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ ఆగస్టు 19 వ తేది ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవ సందర్బంగా దమ్మపేట మండలంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 21,22,23,24 తేదీలలో క్రికెట్ పోటీలు ఉంటాయని ,అందుకు గాను 18 వ తేదీ లోగా తమ టీమ్ పేర్లను పంపవలసి ఉంటుందని తెలిపారు. ఒక్కో టీమ్ కు 2000 రూపాయలు ఎంట్రీ ఫీజును 8186018199 నంబరుకు ఫోన్ పే ద్వారా పంపించి తమ టీమ్ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విదంగా ఫోటో గ్రాఫర్స్ యూనియన్ ద్వారా పొందిన గుర్తింపు కార్డు కలిగిన సబ్యులు మాత్రమే క్రికెట్ టీమ్ లో ఉండాలని ,వారికి మాత్రమే అర్హత ఉంటుందని తెలిపారు. ఇది కేవలం ఖమ్మం ,భద్రాద్రి జిల్లాలోని ఫోటోగ్రఫీలో ఉన్న మిత్రుల కోసమే నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు. దమ్మపేట లోని పెద్దగొల్లగూడెం క్రీడా ప్రాంగణంలో నాలుగు రోజుల పాటు నిర్వహించే టోర్నీలో ప్రతి ఫోటో ,వీడియో గ్రాఫర్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మొదటి ,ద్వితీయ, తృతీయ బహుమతులుగా 30 వేలు ,20వేలు,10 వేలుగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నల్లపు ప్రభాకర్ ,దాసరోజు హరీష్ ,పూచి కుమారస్వామి , మారగాని సతీష్ ,కొండాశ్రీను ,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో కొలువుతీరనున్న కలియుగ దైవం



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగర చరిత్రలో ఓ శాశ్వత శిలా లేఖనంగా నిలవబోతున్నది టీటీడీ ఆధ్వర్యంలో నిర్మాణం కానున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం. కలియుగ దైవమైన శ్రీవారి కృపతో నిండి ఉండబోతున్న ఈ ప్రాజెక్టుకు ప్రముఖులు స్థల పరిశీలన జరిపిన వేళ ఖమ్మం వాసుల్లో భక్తిశ్రద్ధలే కాక, గర్వానికీ లోతుల్లేని స్థానం దక్కింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ఆహ్వానంతో వచ్చిన టీటీడీ బృందం ఆలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తూ శంకుస్థాపన దిశగా అడుగులు వేసింది. ఇది కేవలం దేవాలయ నిర్మాణం మాత్రమే కాదు... ఇది ఒక ఆధ్యాత్మిక సంస్కృతి, నగర భవితవ్యాన్ని ప్రభావితం చేసే ఓ మహా ఆరంభం. టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వినతితో ఖమ్మం నగరానికి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. అల్లీపురం %–% రఘునాథపాలెం మండల సరిహద్దులో స్థలాన్ని ఎంపిక చేసి, శిల్పకళా నిపుణుడు స్థపతి రవికాంత్ సారథ్యంలో టీటీడీ వాస్తుశిల్ప బృందం పరిశీలన చేపట్టింది. ఈ బృందంలో టీటీడీ ఎస్.ఈ జగదీశ్వర్ రెడ్డి, ఇ.ఇ సురేందర్ నాథ్ రెడ్డి, డీ.ఇ.ఇ నాగభూషణం, ఎలక్ట్రికల్ ఈ.ఈ రవిశంకర్ రెడ్డి, ఏఈ జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ప్రతిపాదిత ప్రాంగణంలో భారీ కళ్యాణ మండపం కూడా నిర్మించాలని ప్రాథమికంగా భావిస్తున్నారు. భవిష్యత్తులో శ్రీవారి కల్యాణోత్సవాలు, బ్రహ్మోత్సవాల వంటి మహా ఉత్సవాలను ఈ ఆలయంలో ఘనంగా నిర్వహించే అవకాశం ఉందని టీటీడీ వర్గాలు భావిస్తున్నాయి. మంత్రి తుమ్మల మాట్లాడుతూ %–% “నాలుగు దశాబ్దాలుగా ప్రజాసేవలో ఉన్న నాకు ఇది ఒక ఆధ్యాత్మిక కృషి. భద్రాద్రి శ్రీరాముని ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్ట్, ఎన్టీఆర్ వరద కాలువ, భక్త రామదాసు లిఫ్ట్, మంచుకొండ లిఫ్ట్ ప్రాజెక్టులతో ఈ నేల సస్యశ్యామలమైంది. ఇప్పుడు శ్రీవారి ఆలయం ద్వారా భక్తి సంస్కృతి ప్రతిబింబించనుంది,” అన్నారు. ఇక ఖమ్మం నగరానికి మున్నేరు నది మీద హై లెవెల్ బ్రిడ్జిలు, జాతీయ రహదారుల విస్తరణ, ఆయిల్ పామ్ సాగుతో రైతుల ఆదాయం పెరిగేలా మార్గాలు ఏర్పడ్డాయన్నారు. ఈ అభివృద్ధికి శాశ్వత గుర్తుగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం జరగడం, నగరానికి ఓ ఐకానిక్ గుర్తింపుగా నిలవడం ఖాయం అన్నారు.

# శ్రావణం... మంగళప్రధాయకం!

## నేటి నుంచి మాసం ప్రారంభం

**నేలకొండపల్లి, మహా:** శ్రావణ మాసంలో ప్రతీ ఇంట్లో వరసగా పండగలు, వ్రతాలు, నోములు మత్తయిదువులు కోలాహాం... ఇలా ఆధ్మాత్మిక శోభ పరిమళిస్తుంది..ఓ వైపు ఇళ్లలోనూ పండగ కళ ఉట్టిపడుతుంది..వర్షాకాలంలో వచ్చే ఈ శ్రావణ మాసం ఆధ్మాత్మికంగానే కాకుండా శాస్త్రీయంగానూ అర్థముంది. ఈ నెల 25 నుంచి మాసం ప్రారంభంకానుంది. శ్రావణ మాస వత్రాలు, ఉపవాసాల్లో శాస్త్రీయత దాగి ఉంది. సాధారణంగా ఈ మాసమంతా ప్రజలు మద్యమాంసాలకు దూరంగా ఉంటారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు వ్యాపించేందుకు అస్కారం ఉండటంతో వీటికి దూరంగా ఉండటం కూడ ఆరోగ్యానికి మంచిది శ్రావణ మంగళవారాల్లో మంగళ .గౌరీ వ్రతాలు, శుక్రవారాల నోముల పేరుతో కొత్తగా పెళ్లయిన తనం అలవాటు పడుతుంది. పేరంటాలకు వెళ్లినప్పుడు పసుపు పూయటం మన సంప్రదాయం ఇలా చేయటం ద్వారా మట్టి, బురద వర్షపు నీటితో వచ్చే వ్యాధులు దూరమయ్యే అవకాశం ఉంటుంది.



### 29న నాగ పంచమి

ఈ మాసంలో మొదటగా వచ్చేది నాగ పంచమిజ. ఆ రోజు ఆలయాలకు వెళ్లి నాగదేవత కు పూజ చేసి పుట్టలో పాలు పోస్తారు. ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలలో ఆలయాలలో నాగపంచమి పండుగ ను ఘనంగా జరుపుతారు. ప్రతీ పుట్ట వద్ద మహిళ భక్తులు సందడి కనిపిస్తుంది. ఆగస్టు 8 న వరలక్ష్మి వ్రతం... ఈ మాసంలో అన్ని శు కవారాలు లక్ష్మీదేవికి ప్రతీపాత్రమే అయినప్పటికీ వరలక్ష్మి శుక్రవారం ఎంతో ప్రత్యేకమైంది. ఆ రోజు ఇంటిని అలంకరించి లక్ష్మీదేవిని కొలుస్తారు. జిల్లా అంతటా పలు దేవాలయాలలో వ్రతం ను ఘనంగా నిర్వహిస్తారు. మహిళలు నిత్య పూజలతో సందడిగా కనిపిస్తారు.

### 9 న రాఖీ పౌర్ణమి

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి ఉమ్మడి జిల్లాలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. రాఖీ కట్టేందుకు అక్కా.. చెళ్లలు ఇతర సుధూర ప్రాంతాలలో ఉన్నప్పటికీ తప్పకుండా అన్నా.. తమ్ముడు . కు రాఖీ కట్టేందుకు వస్తుంటారు. దేశ. విదేశాలలో ఉన్న వారు సైతం రాఖీలను పోస్టుల ద్వారా పంపిస్తుంటారు. రాఖీ పౌర్ణమి తో ' గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంటుంది.

### 16 నా కృష్ణ పాడ్యమి

జిల్లాలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ వాడలో ఉట్టి కొట్టే కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తారు. ఆ రోజంతా ఉట్టికొట్టే కార్యాక్రమంలో యువత, పెద్దలు, చిన్నారులు పోటీలు పడి సందడి చేస్తారు. ఈ వేడుకలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. గ్రామాలలోని దేవాలయాలలో శ్రీకృష్ణ పూజలు చేస్తారు.

### 23 న పొలాల అమావాస్య...

శ్రావణ మాసంలో చివరగా వచ్చేది పొలాల అమావాస్య పండుగ ను ఘనంగా నిర్వహిస్తారు. చాలా మంది రైతులు వ్యవసాయం లో చేదోడుగా ఉండే ఎడ్లకు పూజలు చేస్తారు. ఎడ్ల ను అలంకరించి...తమను వ్యవసాయంలో చల్లగా దీవించాంటూ వేడుకుంటారు.

### శుభమస్తు...కళ్యాణమస్తు...

ఈ మాసంలో 25 నుంచి బాజాలు మోగనున్నాయి.

### కళ్యాణమస్తుకు శ్రీకారం

**24తో ఆషాడం ముగియటంతో 25 నుంచి శ్రావణం ప్రారంభం కానుండటంతో ఉన్నాళ్లు పెళ్లిలు, గృహా ప్రవేశాలు తదితర శుభకార్యాలు వంటివి నిర్వహించుకోనున్నారు. శ్రావణం మాసం నుంచి మంచి రోజులకు అనువైనదని బ్రహ్మణులు పేర్కొంటున్నారు. దీని వలన పెళ్లిలు సీజన్కు సంబంధమైన వ్యాపారాలు పుంజుకోనున్నాయి.**

# మున్నేరు ఉధృత పరవళ్లు



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరాన్ని ఆనుకొని ప్రవహిస్తున్న మున్నేరు వాగు లోతట్టు ప్రాంతాలను మరోసారి భయబ్రాంతులకు గురిచేస్తోంది. ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపిలేని వర్షాల ప్రభావంతో మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మున్నేరు వరద పరిస్థితిని గురువారం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య స్వయంగా పరిశీలించారు. వాగు ఒడ్డు ప్రాంతాల్లో జన జీవనంపై ప్రభావం పడేలా ఉండకూడదని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశించారు. మున్సిపల్ కార్మికులు, విపత్తు నిర్వహణ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో వచ్చే 48 గంటల్లో మున్నేరు ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తమైంది. లోతట్టు కాలనీలకు సంబంధించి ఇప్పటికే పరిస్థితిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ నిఘా ఉంచుతోంది. పురపాలక శాఖ అధికారులతో పాటు రెవెన్యూ, పోలీస్ శాఖలతో సమన్వయం ఏర్పాటుచేసి అత్యవసర పరిస్థితుల్లో సహాయ చర్యలకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ స్పష్టం చేశారు.

# యువతకు మార్గనిర్దేశకులు మాజీ మంత్రి కేటీఆర్



**కారేపల్లి, మహా :** తెలంగాణ రాష్ట్ర యువతకు మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గనిర్దేశకులు అని బీఆర్ఎస్ వైరా నియోజవర్గ ఇంచార్జ్ వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ సతీమణి బానోత్ మంజుల అన్నారు. కేటీఆర్ జన్మదిన వేడుకను గురువారం దివంగత మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ స్వగృహలో బానోత్ మంజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణిచేశారు. ఈసందర్భంగా బానోత్ మంజులమదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి హబ్ గా మార్చి వేలాది మంది యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నింపారని, తెలంగాణ ఐటీ అభివృద్ధి ఎనలేని కృషి చేసి ఐటీ బ్రాండ్ అంబాసిడర్గా మారారని ప్రశంసించారు. కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదగనుందన్నారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణతల్లివిగ్రహం వద్ద పుట్టినరోజు వేడుకను జరిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మాజీ మాజీ జడ్పీటీసీలు వాంకుడోత్ జగన్ నాయక్, ఉన్నం వీరేందర్, మైనారిటీ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్, జడల వసంత, బీసీ సెల్ నాయకులు పేర్ని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజర మీసేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు మరియు టీజీటీఎస్ డిస్టిక్ మేనేజర్ తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇతనికి లో భాగంగా మీ సేవ కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా? సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులపై ఎలా స్పందిస్తున్నారు మరియు సమయపాలన పాటిస్తున్నారా లేదా అన్న విషయాలను పరిశీలించారు. మీసేవ కేంద్రంలో ఉన్న రికార్డులను, ఫైలింగ్ విధానాలను ఈ సందర్భంగా తనకే చేశారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త సేవలపై మీసేవ సిబ్బంది నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ముడిపడి ఉన్న మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు వేగవంతమైన సేవలు, సౌకర్యాలు కల్పించాలన్నారు. మీసేవ కేంద్రాలలో నిర్వాహకులు అదనంగా రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ముదిగొండ జూలై 24 మహా:** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కెటీఆర్) జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముదిగొండలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి కెటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శి వాచేపల్లి లక్ష్మారెడ్డి,గడ్డం వెంకట్ గౌడ్ నాయకులు ఎర్ర వెంకన్న,పోట్ల ప్రసాద్,కోటి అనంతరాములు,ఎస్కే ఖాజా,పి శ్రీనివాస్, మరికంటి శ్రీనివాసరావు,దనియాకుల వీరస్వామి, తేరాల రామారావు,తోటమల్ల గురునాథం,తలారి బిక్షం,ఎస్కే లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముదిగొండలో వ్యకాస మండల మహాసభ

**ముదిగొండ జూలై 24 మహా:** వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించినట్లు ఆ సంఘం మండల అధ్యక్షకార్యదర్శి రాయల శ్రీనివాసరావు,వేల్పుల భద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శి మెరుగు సత్యనారాయణ,పొన్నం వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు,సొసైటీ ఉపాధ్యక్షులు బట్టు పురుషోత్తం ముఖ్య అతిథులుగా పాల్గొని,ఈమహాసభకు వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.



## ఎమ్మార్పీఎస్ సదస్సుకు తరలి వెళ్లిన శ్రేణులు

**ముదిగొండ జూలై 24 మహా:** వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల మహాగర్జన సదస్సును జయప్రదం చేసేందుకు ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ నేతృత్వంలో ఖమ్మంలో గురువారం జరిగిన జిల్లా సదస్సుకు మండలంలోని వివిధ గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ శ్రేణులు వాహనాల్లో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ ఎల్ బద్రం మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావుమాదిగ,నాయకులు ఊటుకూరి రామకృష్ణ,వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గుంజులూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**ముదిగొండ జూలై 24 మహా:** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా గురువారం తహాశీల్దార్ సునీత ఎలిజిబెత్ కు వినతపత్ర అందజేశారు. ఈసందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి సురేష్ మాట్లాడుతూ విద్య,ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతుల షెడ్యూల్ను తక్షణమే విడుదల చేయాలని,జీవో నెంబర్ 25ను,సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయు లుండేలా,చర్యలు తీసుకోవాలని,40 మంది విద్యార్థులున్న,ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికొక,ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండలం యుఎస్పిసి నాయకులు యుటిఎఫ్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు వి రాంబాబు,ఎస్కే జహీర్,టిపిటిఎఫ్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు టీ మల్లా,మున్వీర్,యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు బి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24 (మహా):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పాత కొత్తగూడెం తెలంగాణ స్కూల్లో 9, 10వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రుక్మాంగదర్ బండారి, ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు హుస్సేన్, తోగరు రాజశేఖర్, ఖాజా భక్ష్ పాల్గొన్నారు.

## పలు వార్డులకు అధ్యక్షులు కార్యదర్శుల నియామకం



**మహా, ఏదులాపురం మున్సిపాలిటీ:** ఏదులాపురం మున్సిపాలిటీ రాబోవు ఎన్నికల్లో నూతనంగా పలు డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం కష్టపడి పనిచేయాలని మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భైరు హరినాథ్‌బాబు అన్నారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 14, 15, 16, 17 డివిజన్‌లకు పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతో కూడిన కమిటీలను ఎన్నుకున్నారు. 14వ డివిజన్ అధ్యక్షునిగా ఇనుప రాంబాబు, కార్యదర్శిగా చావా సతీష్, 15వ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా బొడపట్ల రమేష్ కర్లపుడి ఉదయ్ 16వ వార్డు అధ్యక్ష కార్యదర్శులగా నూకల యలమంద నల్లపునేని ఉపేందర్ 17వ డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులుగా ఏటూకూరి సుధాకర్ అంబటి సుబ్బారావు సప్పిడి ప్రభాకర్? అయితగాని అంజయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# తమ్మినేని పాదయాత్ర ఫలితమే సీతారామ ప్రాజెక్ట్

- సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి పాలేరుకు అనుసంధానం చేయాలి
- అమెరికా తో వ్యవసాయ దిగుమతుల పై ఒప్పందం దేశానికే ముప్పు
- దేశ వ్యవసాయాన్ని నాశనం చేసి పనిలో మోడీ ప్రభుత్వం
- జిల్లా నుండి ముగ్గురు మంత్రులు జిల్లా ఒరిగింది శూన్యం
- కూసుమంచి లో ఘనంగా ప్రారంభమైన తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ




**కూసుమంచి, జులై 24, మహా:** సీతారామ ప్రాజెక్ట్ తమ్మినేని పాదయాత్ర ఫలితమేనని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదిరిని రమేష్, బొంతు రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ ఘనంగా జరిగింది. వారు మాట్లాడుతూ దుమ్ముగూడెంలో ప్రాజెక్ట్ నిర్మించి గోదావరి జలాలను పాలేరు జలాశయంలో కలపాలని కొరుతూ 2003 సంవత్సరంలో తమ్మినేని వీరభద్రం 100 రోజులు పాటు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. మన దేశంలో పండించే వ్యవసాయ ఉత్పత్తులను, రైతన్న నష్టపరిచే విధంగా అమెరికా లో పండే వ్యవసాయ ఉత్పత్తులను మన దేశానికి దిగుమతి చేసుకునే విధంగా అమెరికా తో కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే ఆ ఒప్పందంతో దేశానికి అన్నం పెట్టే రైతంగానికిదేశానికి, దేశానికి ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశంలో వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే స్థానంలో మన వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార ఉత్పత్తులు ఉన్నాయని ,కానీ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అందుకు భిన్నంగా కార్పోరేట్ శక్తులకు తలొగ్గి, అమెరికా దేశంలో పండించే వ్యవసాయ ఉత్పత్తులను, ఆహార ఉత్పత్తులను మన దేశానికి దిగుమతి చేసుకోవాలని మోడీ సర్కార్ చూస్తుందని ఈ విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి ఒప్పందం జరిగితే దేశ రైతంగానికి,, దేశానికి ముప్పు వాటిందని హెచ్చరించారు. గతంలోమోడీ సర్కార్ మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చిందని, 13 నెలలపాటు లక్షలాది మందితో నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ చేసిన రైతు ఉద్యమాలకు తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసిందని, మళ్లీ అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ అవే నల్ల చట్టాలను దొడ్డి దారిన అమలు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో తవ్విన కాలువలే..

గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో విడుదలైన నిధులతో తీసిన కాలువల ద్వారా నీటిని చెరువులకు తీసుకొచ్చిన రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గొప్పలు చెప్పుకుంటున్నారని, సీతారామ ప్రాజెక్టు నుండి నీళ్లు రైతాంగానికి అందించిన అపర భగీరథుడు అని రైతులతో సన్మానాలు చేయించుకుంటున్నారని విమర్శించారు. మీ ప్రభుత్వంలో రైతాంగానికి ఏమి చేశారనే విషయాన్ని చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా వచ్చే నీటితో పాలేరు జలశయాన్ని నింపాలని అప్పుడే జిల్లా సస్యశ్యామలవుతుందని అన్నారు. వైరా, కల్లూరు తదితర మండలాలలో చెరువు నింపితే జిల్లా సస్యశ్యామలం కాదని, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నిర్మించాల్సిన కాలువలను త్వరగా నిర్మించి పాలేరు జలాశయం లో గోదావరి జలాలతో నింపితేనే జిల్లా సస్యశ్యామలవుతుందని తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూఎస్పీసీ డిమాండ్



**కూసుమంచి, జులై 24, మహా:** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా గురువారం కూసుమంచి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో గౌరవ తహసిల్దార్‌కి మెమోరాండం సమర్పించడం జరిగింది. విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని జీవో నెంబర్ 25 ను సవరించాలని 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరిం చుకోవాలలన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు

**తిరుమలాయపాలెం,మహా :** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బాసిబోయిన వీరన్న ఆధ్వర్యంలో,పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ఉపేందర్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్,సత్యనారాయణ, ఆంజనేయులు, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని

## ఖమ్మానికి చెందిన యామిని గచ్చిబౌలిలో ఉరి



**ఖమ్మం, మహా:** సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం చేస్తున్న యువతి హఠాన్మరణం చెందడం కుటుంబాన్ని, స్నేహితులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఖమ్మం పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన యామిని (27) గచ్చిబౌలిలోని ఇందిరానగర్ జెకె పీజీ హాస్టల్‌లో నివాసముంటూ, ఒక ప్రైవేట్ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ ఉంది. ఖమ్మం వెళ్తున్నానని చెప్పి హాస్టల్ నుంచి బయలుదేరిన ఆమె, కొద్ది సమయానికే తిరిగి హాస్టల్‌కు వచ్చింది. అనంతరం ఆరోగ్యం బాగోలేదని స్నేహితులకు తెలిపి తన గదిలోనే విశ్రాంతికి వెళ్లింది. అయితే సాయంత్రం సమయంలో ఆమె స్నేహితులు గదికి తిరిగొచ్చేసరికి, యామిని కిటికీ గ్రిల్‌కు చున్నీతో ఉరివేసుకుని మృతిచెందిన దృశ్యం కనిపించింది. వెంటనే హాస్టల్ నిర్వాహకులు, సహచరులు గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. యామినికి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమికంగా యామిని ఆత్మహత్యకు కారణాలు ఏమిటన్నదానిపై స్పష్టత లేకపోయినప్పటికీ, పూర్తి వివరాలు ఆమె ఫోన్ డేటా, కుటుంబ సభ్యుల మెంటల్ స్టేట్‌మెంట్ ద్వారా వెలుగులోకి తీసుకురావాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. యువతీ యువకులు తీవ్రమైన ఒత్తిళ్లు, మానసిక బద్ధకాలు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో యామిని ఉరి ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. యువతి మృతికి గల కారణాలపై పోలీసులు తుది నివేదిక ఇవ్వాల్సి ఉంది. అయితే ఐటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి, ఒంటరితనం వంటి అంశాలు మరోసారి చర్చకు వచ్చాయి. యామినిలాంటి యువతులు తమ బాధలను బయటపెట్టకుండా అంతరంగికంగా మాడిపోవడం పెద్ద బాధాకరమైన వాస్తవం. ఈ ఘటన నేపథ్యంలో యువత మానసిక ఆరోగ్యంపై మరింత అవగాహన పెంచే అవసరం కనిపిస్తోంది. ఉద్యోగ ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఇటువంటి సంకేతాలపై ముందుగానే స్పందించాల్సిన అవసరం ఉంది. యామిని ఆత్మహత్యపై పూర్తి నిజాలు త్వరలో వెలుగు చూడనున్నాయి.

## ఏటిలో గల్లంతైన యువకుడు మృతదేహం లభ్యం



**నేలకొండపల్లి, జులై 24 మహా:** పాలేరు ఏటిలో గల్లంతైన యువకుడు మృతదేహం లభ్యమైంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి ఏటి లో గ్రామానికి చెందిన సిద్దెల ఆదిత్య (19) అనే యువకుడు గల్లంతైన విషయం తెలిసిందే. ఏటి ఉధృతి పెరగటంతో స్థానిక రైతు ఏటి ఒడ్డున ఉన్న తన వ్యవసాయ మోటారు ను తీసేందుకు గ్రామానికి చెందిన నలుగురు యువకులను బుధవారం తీసుకెళ్లారు. కాగా...మోటారు ను తీసే సమయంలో ప్రమాదవశాత్తు ఏటిలో కొట్టుకపోయాడు. భయంతో సదరు రైతు తో పాటు, మిగతా యువకులు అక్కడ నుంచి పారిపోయారు. రాత్రి వరకు బాబు ఇంటికి తిరిగి రాకపోవటంతో అనుమానంతో కుటుంబ సభ్యులు స్నేహితులను నిలదీయటంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో గ్రామస్తులు రాత్రింతా వెతికినా ఆచూకి లభించలేదు. గురువారం ఉదయం ఏటిలోనే లభించింది. మృతదేహం ను చూసిన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతికి కారణమైన వారిని రప్పించాలని ఆందోళన చేశారు. ఆరువులు, కేకల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పెద్ద ఎత్తున పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని ఆందోళనకారులతో చర్చించి ఆందోళన ను విరమింపచేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వైరాలో జరిగే టీయూడబ్ల్యూజే మహాసభకు తరలి వెళ్లిన తల్లాడ జర్నలిస్టులు



**తల్లాడ, జూలై, 24, ( మహా):** వైరాలో జరిగే టియుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా సభకు గురువారం తల్లాడలో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ర్యాలీని తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి బహదూర్, గౌరవాధ్యక్షులు టీకే ప్రసన్నన్ ప్రారంభించారు. తొలుత జర్నలిస్టులు తల్లాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.. ఐజేయు నాయకత్వం వర్ధిల్లాలి.. అంటూ నినాదాలు చేశారు. అనంతరం బైక్ ర్యాలీతో వైరాలో జరిగే సభలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు దాసరి శ్రీనివాసరావు, సురేందర్ రెడ్డి, దేవబత్తిని సీతారాములు, గొర్ల బాబురావు, ఇటుకల చలపతి గౌడ్, ఇనపనూరి కుటుంబరావు, వినవపల్లి శ్రీనివాస్, పిరోజ్, కొత్తపల్లి విజయ్, గొల్లమందల ప్రేమ్ కుమార్, కంపాటి రవి, నారపోగు ప్రసాద్, బోనాసీ శ్రీనివాసరావు, గొర్ల నరసింహారావు, వేము విజయ్, రేగల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల మనుగడకు కమ్యూనిస్టులే దిక్సూచి



**భద్రాద్రి కొత్తగూడెం , జూలై 24 (మహా):** దేశప్రజల మనుగడుకు కమ్యూనిస్టులే దిక్సూచి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక పద్మశాలి భవన్లో కొత్తగూడెం పట్టణ 27 మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ సెంటర్ నుండి భజనమందిర్ వరకు ఐదువేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలు నృత్యాలతో అలరించారు. పట్టణంలోని అన్ని కార్మిక వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో కొత్తగూడెం వీధులన్నీ ఎర్రజెండాలతో రెపరెపలాడాయి. సభా ప్రాంగణం వద్ద అరుణ పతాకాన్ని కూనంనేని ఆవిష్కరించిన అనంతరం అమరులకు నివాళ్లర్పించారు. మునిగడప వెంకటేశ్వర్లు, కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ఈ ప్రాంతంతో 45 ఏళ్ల అనుబంధం ఉందని, ఈ సుదీర్ఘ రాజకీయప్రస్థానంలో అనేక ఆటుపోట్లు చవిచూసి ప్రాణాలకు తెగించి పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. కమ్యూనిస్టు ఐఖ్యబలంతో అనేక కాలనీలను నిర్మించామని, ఇప్పుడు ఆ కాలనీల్లో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు నా పై ఉన్న ప్రేమానురాగాలకు కట్టుబడి ఉంటాని, తనపై నమ్మకంతో ఎంఎల్ఎస్‌గా రెండు పర్యాయాలు గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడి సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందని, వాటిని తిప్పికొట్టాలన్నారు. మోడిపాలకు వ్యతిరేకంగా ఈనెల 9న ఇచ్చిన సమ్మె పిలుపు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడే అంశమని, వేలాది మంది కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాసరావు, రమణమూర్తి, వంగా వెంకట్, లక్ష్మీ పతి, వీరస్వామి, కందుల భాస్కర్, గెద్దాడ నగేష్, కరీష రత్నకుమారి, గడ్డం రాజయ్య, లక్ష్మీ, భాగం మాధవరావు, దారా శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్లు ఈసఫ్, మాచర్ల శ్రీనివాస్, చారీ, విజయ్, మునిగడప పద్మ, ధర్మరాజు, నెరేళ్ల రమేష్, బత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తల్లాడ, జూలై, 24, (మహా ):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు తల్లాడ మండల కేంద్రంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో పలువురు సీనియర్ మండల నాయకులు, యువజన నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువతీ,యువకులు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పెంచారు.. తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్,మండల నాయకులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,బీసీ నాయకులు కోడూరి వీర కృష్ణ,పెరికె చిన్నబ్బాయి, బిఆర్ఎస్ పార్టీ తల్లాడ టౌన్ అధ్యక్షులు జివిఆర్, నాయకులు బద్దం కోటిరెడ్డి, కేతినేని చలపతిరావు,దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షులుగా పోలంపల్లి



**నేలకొండపల్లి, జులై 24, మహా:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షులుగా నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి కి చెందిన పోలంపల్లి నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం వైరా పట్టణం లోని శబరి గార్డెన్ లో జరిగిన సంఘం జిల్లా 4 వ మహాసభలో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి అంటగట్టిన టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రానారాయణ, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు కు ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రామాల లింక్ రోడ్లన్ని పూర్తి చేస్తాం



**మహా, ఖమ్మం రూరల్:** గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణాలన్ని పూర్తి చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో గురువారం పర్యటించి పలు రహదారుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. గోళ్లపాడు నుండి రామన్నపేట వరకు రూ. 3.52 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, పల్లెగూడెం – మంగళగూడెం రోడ్డు నుండి ఊటవాగు తండా వరకు రూ. 75 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పునఃనిర్మాణం పనులకు, మంగళగూడెం నుండి సర్వే నెం. 272 వరకు రూ.1.65 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణం, కొత్తూరు నుండి లకావత్ తండా వరకు రూ.2.20 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ సభ్యులుగా పప్పుల శ్రీనివాసరావు



**తిరుమలాయపాలెం జూలై 24 మహా:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే ఐజేయు) జిల్లా కమిటీ సభ్యులుగా తిరుమలాయపాలెం మండల మనం విలేకరి పప్పుల శ్రీనివాసరావుని ఎన్నుకున్నారు. గురువారం వైరా పట్టణంలో జరిగిన ఆ సంఘం మహాసభలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పప్పుల శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరంతరం జర్నలిస్ట్ సమస్యల కోసం పోరాడేది టీయూడబ్ల్యూజే ,ఐజేయు అని, నాలుగో సారీ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు కమిటీ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పప్పుల శ్రీనివాసరావుకి మండల విలేకరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జర్నలిస్టుల సంక్షేమం




**తల్లాడ,జులై,24 (మహా ):** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జర్నలిస్టుల సంక్షేమం సాధ్యపడుతుందని సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు.. శుక్రవారం వైరా శబరి గార్డెన్ లో నిర్వహించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహాసభలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్ ల్లో జర్నలిస్టుల భాగస్వామ్యం అభినందనీయమన్నారు.. గత ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను వినియోగించుకొని ఒడ దాటిన తర్వాత బోడ మల్లయ్య సామెతల వ్యవహరించిందన్నారు.. సమాచార శాఖ మంత్రి కూడా మన జిల్లా వాస్తవ్యులే కాబట్టి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ తీసుకుంటారన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులని అరికట్టండి



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పీడీఎస్‌యూ జిల్లా కమిటీ విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రాణికి కలెక్టరేట్‌లో వినతిపత్రం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేకుండా ఉంది. కోడి గుడ్లు కూడా ఇవ్వడం లేదు. దీనిపై ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా హెడ్‌మాస్టర్లపై బాధ్యతలు మోపడం తప్పు. ఖమ్మం జిల్లా కేంద్రానికి ఎంఎఓ పోస్టు ఖాళీగా ఉంది. ఇది తక్షణమే భర్తీ చేయాలి. ప్రైవేట్ స్కూల్స్ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

# లంకలో చిక్కిన.. ఐదుగురు సేఫ్

### కలెక్టర్ అనుదీప్ ఆదేశాలతో రక్షించిన రెస్క్యూ టీమ్





**చింతకాని, మహా:** తీవ్ర వర్షాలు, వరద ప్రవాహాలతో ఖమ్మం జిల్లా పలు ప్రాంతాల్లో ప్రజల జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న వేళ... చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో ఐదుగురు గ్రామస్థులు గేదెలు మేపేందుకు వెళ్లి మున్నేరు నది ఉధృతికి లంకలో చిక్కుకుపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వారి ప్రాణాలను కాపాడే దిశగా యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగానికి తక్షణ ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తుమ్మల తక్షణ హస్తక్షేపంతో ఎన్‌ఆర్‌డిఎఫ్, పోలీసు బృందాలు స్పందించి రక్షణ చర్యలు ప్రారంభించాయి. ప్రస్తుత వాతావరణంలో ఈ ఘటన ప్రజలలో తీవ్ర ఆందోళన కలిగించినప్పటికీ, ప్రభుత్వ తక్షణ స్పందన ప్రజల్లో నమ్మకాన్ని కలిగిస్తోంది. ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని చిన్నమండవ గ్రామ పరిధిలో, గురువారం ఉదయం ఐదుగురు వ్యక్తులు – గుండ్ల సాలయ్య, మొండితోక పుల్లయ్య, గుండ్ల వెంకటేశ్వర్లు, దరెల్లి శ్రీను, కుక్కల గోపిలు –తమ పశువులను మేపేందుకు గ్రామానికి సమీపంలోని లంక ప్రాంతానికి వెళ్లారు. ఆ సమయంలో మున్నేరు నది ప్రవాహం సాధారణ స్థాయిలో ఉండటంతో వారు నిర్భయంగా వెళ్లగలిగారు. అయితే, మధ్యాహ్నం నాటికి మున్నేరు నది ఉధృతి హఠాత్తుగా పెరగడం వల్ల వారు తిరిగి రావలేక ఆ లంక మధ్యలో చిక్కుకుపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డికి, ఖమ్మం పోలీస్ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి వారి ప్రాణాలను కాపాడే చర్యలు తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. ఎన్‌ఆర్‌డిఎఫ్ బృందాలను అక్కడికి పంపించి, అవసరమైతే హెలికాప్టర్ సహాయంతో అయినా వారి రక్షణకి కట్టుబడి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. మానవత్వానికి అద్దంపడే ఈ చర్యలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. మంత్రి ఆదేశాలపై స్పందించిన రెస్క్యూ బృందాలు, జిల్లా రెవెన్యూ మరియు పోలీస్ శాఖలు సమన్వయంతో వెంటనే లంక ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించాయి. వరద ప్రవాహ తీవ్రత ఎక్కువగా ఉండటంతో రక్షణ చర్యలు ప్రతికూల వాతావరణంలో జాగ్రత్తగా కొనసాగుతున్నాయి. బోట్ల ద్వారా లేదా తాళ్ల సాయంతో వారి వద్దకు చేరుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

## మున్నేరు ఉధృతి పరిశీలనలో మంత్రి తుమ్మల



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరాన్ని మున్నేరు వర్ష ప్రవాహం మళ్లీ భయపెట్టే స్థాయిలో ముంచుకొస్తుండటంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రంగంలోకి దిగారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో మున్నేరు నది ఉధృతంగా ప్రవహిస్తున్న వేళ, మంత్రి మున్నేటి వరద పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. మున్నేటి వద్ద జిల్లా కలెక్టర్ వై.అనుదీప్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ఏడాది మున్నేరు ప్రక్షాళనల్లో వందలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యారన్న దృశ్యాలు ఇంకా ప్రజల మదిలో నిలిచే ఉన్నాయని మంత్రి గుర్తుచేశారు. అలాంటి దుస్థితి మళ్లీ పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కఠినంగా ఆదేశించారు. వాతావరణ శాఖ మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని హెచ్చరించడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్నేరు పరివాహక ప్రాంతాలలోని వెంకటేష్ నగర్, శ్రీనివాస్ నగర్, పద్మావతి నగర్, బొక్కలగడ్డ వంటి ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని తుమ్మల అధికారులకు సూచించారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. "ప్రజల ప్రాణాలు మించిన దైవం లేదు. సహకారంతో, సమన్వయంతో ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవాలి" అని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మున్నేరు వరద ప్రవాహం స్థితిగతులను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని, సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. "జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. ఎటువంటి అపశ్రుతి చోటు చేసుకోకుండా ముందుగానే అన్ని చర్యలు తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. మున్నేరు ప్రవాహ వేగంపై నిరంతరం మానిటరింగ్ చేయాలని, వర్షపాతం అంచనాల ప్రకారం స్పందన ఉండాలన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# భద్రాచలం కాంగ్రెస్‌లో పొలిటికల్ వార్

- వీరయ్య - వెంకట్రావు మధ్య ముదిరిన వర్గ పోరు
- ఎమ్మెల్యే శిబిరం నుండి పోలీసులకు ఫిర్యాదు
- మాజీ ఎమ్మెల్యేపై ప్రాణహాని ఆరోపణలు



**భద్రాచలం,మహా:** భద్రాచలంలో రాజకీయ వేడి మరోసారి పెరిగింది. నియోజకవర్గ రాజకీయాల్లో ప్రధాన శక్తులుగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వర్గం మరియు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య వర్గ విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. సామాజిక మాధ్యమాల్లో తలెత్తిన మాటల యుద్ధం నేరుగా భౌతిక దాడులకు దారి తీసింది. గతంలో నియోజకవర్గానికి ప్రతినిధిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ప్రస్తుతం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వర్గాల మధ్య వర్గపోరు తీవ్ర రూపం దాల్చింది. తాజాగా ఈ వివాదం పోలీస్ స్టేషన్లకు చేరుకుంది.ఎమ్మెల్యే వెంకట్రావు అనుచరుడు శ్రీను అనే వ్యక్తి, మాజీ ఎమ్మెల్యే వీరయ్య ఇంటిని సందర్శించగా, అక్కడ అతనిపై దాడి జరిగిందని ఆరోపిస్తూ ఏఎస్పీకి అధికారికంగా ఫిర్యాదు చేశాడు. తనకు ప్రాణహాని ఉందని, దాడికి పాల్పడ్డ వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు. ఈ సంఘటనపై స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు స్వయంగా ఏ ఎస్ పి కార్యాలయానికి వెళ్లి, పోలీసుల దృష్టికి ఘటనను తీసుకెళ్లారు. “దాడి చేయడం గలిగే ధైర్యం వారికి ఎక్కడిదీ? రాజకీయాల్లో ప్రజాస్వామ్య విలువలు పక్కనపెట్టి వ్యక్తిగతంగా దాడులు చేయడం అత్యంత దుర్మార్గం,” అని పేర్కొన్నారు. పొదెం వీరయ్య పై పార్టీ అధిష్టానానికి తానూ ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, ఈ వివాదానికి మూలంగా గతవారం రోజులుగా సోషల్ మీడియాలో ఇరు వర్గాలూ ఒకరిపై ఒకరు తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, వివాదాస్పద పోస్టులు షేర్ చేయడం ప్రధాన కారణమని స్థానికంగా చర్చించుకుంటున్నారు. “పదవులు కోల్పోయిన తర్వాత కూడా శాంతంగా ఉండలేక, మాజీ నేతల దుర్వ్యవహారాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి” అని పలువురు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ వివాదం ప్రభుత్వ పార్టీ శ్రేణుల్లో తీవ్రంగా చర్చకు దారి తీసింది. భవిష్యత్‌లో ఈ సంఘటన ఎలా మలుపు తిరుగుతుందో వేచి చూడాల్సిందే.

## సేవా కార్యక్రమాలతో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం, మహా:** బారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే, యువనేత కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అత్యంత వైభవంగా, హృద్యంగా, ప్రజలతో మమేకంగా జరిగాయి. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు కేటీఆర్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండి నూరేళ్లు ప్రజాసేవలో వెలుగొలియాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా జీవితంలో మరెన్నో విజయాలు సాధించాలని, మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. జన్మదినం సందర్భంగా మధిర నియోజకవర్గంలోని ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మధిర పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు బొగ్గుల భాస్కర్ రెడ్డి, వంకాయలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. చింతకాని మండలం పెగల్లపాడు గ్రామంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు కలిసి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. “జై కేటీఆర్ – జై కేసీఆర్” నినాదాలతో వాతావరణం మార్మోగిపోయింది.



## మందకృష్ణ మాదిగకు బీజేపీ ఘన సత్కారం

**ఖమ్మం, మహా:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఖమ్మం జిల్లాలో వికలాంగుల హక్కుల కోసం నిర్వహించిన సదస్సులో పాల్గొనే నిమిత్తం గురువారం వచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి, సామాజిక న్యాయపరమైన పోరాటాలకు సంఘీభావం తెలిపారు. మాదిగవర్గం, వికలాంగుల వంటి వంచితుల కోసం దశాబ్ద కాలంగా పోరాడుతున్న నేతకు భాజపా నాయకుల గౌరవం మానవీయ విలువలపై వారి అంకితాన్ని ప్రతిబింబించింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్, మోర్చా ప్రధాన కార్యదర్శి రీగన్ ప్రతాప్, ఉపాధ్యక్షులు బోయల వెంకట్, కందుల శ్రీకృష్ణ, తదితరులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. నాయకులందరూ మందకృష్ణ మాదిగ నడిపించిన పార్టిషన్ రాజకీయం వ్యతిరేక ఉద్యమాలు, జాతి విధుల రద్దు పోరాటం, విభజిత దళితుల సాధికారత ఉద్యమం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “సామాజిక న్యాయ బాటలో నడుస్తున్న మందకృష్ణ మాదిగ వంటి నేతలు దేశానికి వెలకట్టలేని ధైర్యం, దృఢనిశ్చయం చూపించారని” కొనియాడారు. వికలాంగులు, ఎస్సీ/ఎస్టీ వర్గాల సమస్యలు పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న మాదిగకు ఈ విధంగా జిల్లా స్థాయిలో బీజేపీ నేతలు సత్కారం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మలుపుకు సంకేతమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం, మహా.:** జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రధానంగా వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దనిసూచించారు. వర్షాలతో పాటుగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఉరుములతో కూడిన వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండకుండా...తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిథిలమైన ఇళ్లు, విధ్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు. పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని పెర్కొన్నారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం అందిచాలని సూచించారు.

## ఒక్కరోజే 51 మంది మావోలు లొంగుబాటు

**భద్రాచలం, మహా:** చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ఉద్యమానికి ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. గురువారం ఒక్కరోజే 51 మంది మావోయిస్టులు వేర్వేరు జిల్లాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవడం సెక్యూరిటీ వ్యవస్థలో సంచలనం రేపింది. ఇందులో అగ్రస్థాయి నేతలైన సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు జగదీష్, మిలిటరీ కంపెనీ కమాండర్ మంగులు, ప్లాటూన్ నెం.16 కమాండర్ కమలేష్ లాంటి కీలక నేతలు ఉండడం మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురు దెబ్బగా భావించబడుతోంది. ఈ చర్యలతో మొత్తం రూ.2.16 కోట్ల రివార్డులతో కూడిన మావోయిస్టులు చేతులెత్తేశారు.

## సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైం పోలీసులు

**ఖమ్మం, మహా:** హ్యూమన్ ట్రాఫికింగ్, మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేస్తామని ఖమ్మం కి చెందిన రిటైర్డ్ టీచర్ ని, బెదిరించి సుమారు 26 లక్షల రుపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు లక్కిరెడ్డిపల్లి గ్రామం , అన్నమయ్య ( కడప ) జిల్లా , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ గారు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన రిటైర్డ్ టీచర్ గారికి ఫోన్ లో హ్యూమన్ ట్రాఫికింగ్, మనీ లాండరింగ్ కి పాల్పడ్డారని, బెంగళూరు పోలీసులమని, డిజిటల్ అరెస్టు చేస్తామని బెదిరించి ఏప్రిల్-2025 లో ఫలు దఫాలుగా సుమారు 26 లక్షలు రూపాయలు దోచుకున్న కేసులో రూ. 20 లక్షలు అకౌంట్ కి వెళ్ళిన దామ విజయ్ కుమార్, వయస్సు 22 సం” లు అను వ్యక్తిని ఆంధ్రప్రదేశ్ లోని, అన్నమయ్య జిల్లాలోని, లక్కిరెడ్డి పల్లి లో అరెస్టు చేసినట్లు, నిందితుడి ని సైబర్ క్రైం కోర్టులో హాజరు పరచి, రిమాండ్ కి తరలించారని తెలిపారు.